*Issued on 4-4-'62*

**Volume. V**

**No. 4**

**30th March, 1961**
**(Thursday)**
**9th Chaitra 1883 S E**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part I — Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 155–192 |
| Short Notice Question and Answer | 192–196 |

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director Government Printing Press, Hyderabad-A.P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[ Part I Questions and Answers ]

OFFICIAL REPORT

---

*Forty first day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 30th March, 1961*

The House met at Half Past Eight of the Clock

*[ Mr Speaker in the Chair ]*

### ORAL ANSWERS TO QUESTIONS

*Disciplinary action against the President, Andhra Pradesh N G O s Association*

1053—

*1186 Q —*Sri S Kasi Reddy* (*Podili*) Will the hon Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Government have recently issued a show cause notice to Sri Sriramulu, President, Andhra Pradesh N G Os Association asking him to explain why the Government should not terminate his services, and

(b) if so, the reasons therefor ?

*The Chief Minister* (*Sri D Sanjivayya*) A notice was issued to Sri Sriramulu, Clerk State Transport Authority by the Transport Commissioner to show cause why disciplinary action should not be taken against him for certain contraventions of the Government Servants' Conduct Rules and for irregularities in his official duties as Upper Division Clerk The charges do not relate to his office as President of the N G Os Association

పై జవాబు చాల పాతదండి ఆయనకు నోటీసు యివ్వడం జరిగింది ఆయన మీద action drop చేయబడింది N G Os Association కి కూడ recognition ఇవ్వబడింది

శ్రీ ఎల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ) Recognition ఇచ్చినపుడు ఏమయినా షరతులు పెట్టారా ?

శ్రీ డి సంజీవయ్య Recognition కాకముందు వారి ప్రతినిధులు ఎవరిని కలుసుకుని మాట్లాడడానికి అవకాశం లేకుండా పోయింది ఇపుడు ఏమయినా విషయాలుంటే వారు మాట్లాడుకోవచ్చు

శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరము) ఈ recognition State Association కే ఇవ్వడం జరిగింది కాని జిల్లా level లోను తాలూకా స్థాయిలోను ఉన్న associations తరఫున సంతకాలు చేయరాదని ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు నిజమేనా?

శ్రీ డి సంజీవయ్య నాకు తెలియదు రాష్ట్రసంఘానికి సంబంధించి నేను చెప్పగలను

## *Low Temperature Carbonisation Plant at Kothagudem*

1054—

*1644 Q —*Sri G Yellamanda Reddy* (*Kangiri*) Will the hon Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Central Govt refused the request of the State Govt for setting up a Low Temperature Carbonisation Plant at Kothagudem,

(b) if so, what are the reasons and

(c) what is the action taken by the Govt thereon?

*Sri D Sanjivayya*

(a) & (b) The Govt of India did not agree to the inclusion of the scheme relating to setting up a Low Temperature Carbonisation Plant at Kothagudem in the State s Third Five Year Plan as such schemes would have to be taken up by the Private Sector or by the A P Industrial Development Corporation They also expressed their inability to include the schemes in the Central Sector in view of the extremely difficult resources position

(c) The feasibility of setting up a small capacity plant by the Singareni Collieries Co Ltd is being considered

శ్రీ జి యలమందారెడ్డి ఈ small plant విషయంలో కేంద్రప్రభుత్వం వారు అంగీకారం తెలిపారా? ఇపుడు ఏ stage లో ఉంది ?

శ్రీ డి సంజీవయ్య సింగరేణి వారికి వ్రాశాము వారి reply కొరకు ఎదురుచూస్తున్నాము

శ్రీ ఎల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు  కేంద్రప్రభుత్వం నిరాకరిస్తూ ఏమయినా కారణాలు తెలియచేసిందా ?

శ్రీ డి సంజీవయ్య  తెలియచేసింది

The scheme will have to be taken up in the private sector or by the Andhra Pradesh Industrial Development Corporation for which a provision of Rs 2 crores has been agreed to by the Planning Commission, that the scheme cannot be implemented by the State Government without Central assistance and that utmost provision of funds has already been made in the Central sector

అందువల్ల సెంట్రల్ సెక్టార్ లోకూడ తీసుకోడానికి వీలులేదు  కాని ఇటీవల మన పరిశ్రమల కార్యదర్శిగారు ఢిల్లీ వెళ్ళినపుడు స్వరణ్ సింగుగారిని కలుసుకున్నారట  ఆయనతో మాట్లాడితే మరల పంపించండి మళ్ళీ పరిశీలిస్తామన్నారట  ఆ ప్రకారం మళ్ళీపంపడం జరిగింది

శ్రీ ఎల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు  మనం పంపించిన schemes వారు అంగీకరించక పోవడానికి కారణం వారు అర్థంచేసుకోకపోవడం అనేది లోపమా ?

మిస్టర్ స్పీకర్  ఎవరు చెప్పగలరు ఏ లోపంఅయినా ఉన్న కారణాలు చెప్పారు

### *Heavy Electrical Project in the South*

1055—

* 1647 Q —*Sri G Yellamanda Reddy*  Will the hon Chief Minister be pleased to state

(a) whether the Govt received a copy of the report of the Experts Committee to select a suitable site for locating the Heavy Electrical Project in the South, and

(b) if so, what are the important aspects of the report ?

*Sri D Sanjivayya*

(a) No, Sir

(b) Does not arise

శ్రీ జి యలమందారెడ్డి  రిపోర్టు రాకపోయినా మన ప్రభుత్వానికి tentative గా విషయం ఏమైనా తెలిసిందా ?

శ్రీ డి సంజీవయ్య మనకు దివ్యజ్ఞానం లేదు

శ్రీ జి యలమందారెడ్డి అలాంటి ముఖ్య విషయాల్లో Experts Committee Report ఇదమిద్ధంగా వారికి అందకపోయినా సూచనప్రాయంగా మన అవకాశాలు సక్రమంగా ఉన్నాయనే indication మన ప్రభుత్వానికి అందినదా ?

శ్రీ డి సంజీవయ్య అంద లేదండి

శ్రీ జి యలమందారెడ్డి మన ప్రభుత్వంవారు తప్పకుండా వస్తుందని ఆశిస్తున్నారా ?

శ్రీ డి సంజీవయ్య సంపూర్ణముగా నూటికి రెండువందల పాళ్లు ఆశిస్తున్నాము

శ్రీ ఎ రాజగోపాలనాయుడు (తవనంపల్లి) ఆ మధ్య మదరాసుకి కెనడా నుంచి 12 కోట్ల రూపాయలు assistance ఇచ్చారు ఆ విధంగా ఏ దేశం అయినా ఈ electricity కి సంబంధించి assistance ఇస్తుందా ?

శ్రీ డి సంజీవయ్య కేంద్రప్రభుత్వం వారు public sector లో ఏర్పాటుచేసిన ప్రణాళిక ఉంది దానికి జెకోస్లోవేకియా aid తో వారు చేస్తున్నారు

శ్రీ ఎల్ లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్) అధ్యక్షా ! ఈ Industries దక్షిణదేశంలో అభివృద్ధి చెందాయి ఆంధ్రలో పెద్ద పరిశ్రమలు లేవు కాబట్టి ఢిల్లీ ప్రభుత్వంతో చెప్ప ఇది ఇచ్చితీరాలి అని పట్టుబట్టి ఇది సంపాదించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ డి సంజీవయ్య ఇదివరకే ప్రయత్నించడం జరిగింది ప్రధాన మంత్రిగారిని ఇండస్ట్రీస్ మంత్రిగారిని చూచి ఇది శాసనసభ్యుల అందరియొక్క అభిమతము ఇది ఇవ్వకపోతే అన్యాయం అని వారికి తెలుపడం తటస్థించింది దానిని సాధించడానికి ప్రభుత్వ లోపం అంటూ ఉండదు

### *Laoni Lands in Telengana*

1056—

*388 (1302) Q —*Sri P Chokka Rao* (*Indurthi*) Will the hon Deputy Chief Minister be pleased to state

(a) whether it is a fact that as per circular No 14 penalties were levied during the year 1959 60 on the Laoni lands in Telangana for which pattas have not been isseud and the cases of which were pending , and

(b) the district-wise amount of penaltiescollected ?

*The Deputy Chief Minister (Sri K V Ranga Reddy*

(a) Yes In some districts penalties were levied

(b) The following are the distr ct wise particulars

| | | |
|---|---|---|
| 1 | Karimnagar | Nil |
| 2 | Nizamabad | |
| 3 | Nalgonda | |
| 4 | Warangal | |
| 5 | Khammam | |
| 6 | Medak | |
| 7 | Mahboobnagar | Rs 2776 76 |
| 8 | Hyderabad | Rs 1158 17 |
| 9 | Adilabad | Rs 1075 49 |

(ఎ) వాస్తవమే కొన్ని జిల్లాలలో జుల్మానాలు విధించబడ్డాయి జిల్లాల వారీగా వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి కరింనగరు నిజామాబాదు నల్గొండ వరంగల్ ఖమ్మం మెదకు జిల్లాలలో జరిమానాలు విధించబడలేదు మహాబూబునగరం రూ 2 716 76 n P హైదరాబాదు 1 155 17 న పై అదిలాబాద్ 1 075 49 న పై

## *Upgrading the posts of Deputy Tahsildars in Bhadrachalam Agency*

1057—

*1338 Q —*Smt P Vani Ramana Rao (Bhadrachalam-Reserved*) Will the hon Deputy Chief Minister be pleased to state

(a) whether there is any proposal to upgrade the posts of Deputy Tahsildars of Nagur and Rampachowdavaram taluqs in East Godavari district to Tahsildars ,

(b) if so, when?

*Sri K V Ranga Reddy*

(a) The answer is in the negative

(b) Does not arise in view of (a) above

(ఎ) లేదండి

(బి) ఉత్పన్నం కాదు

శ్రీమతి పి వాణీ రమణారావు  అధ్యక్షా నూగూరు తాలూకాలో Deputy Tahsildar ని వేశారు ఆయన Deputy Tahsildar list లో కూడ లేడు Head clerk నుంచి తీసుకొచ్చి వేశారు ఆయనకి third class powers కూడ ఇచ్చారు tests కూడ పాస్ కాలేదు అటువంటివారికిచ్చి అన్యాయం చేయడం మంచిదికాదు కనుక న్యాయంగా అక్కడ Tahsildar ను post చేయడానికి ప్రయత్నిస్తారా ?

మిస్టర్ స్పీకర్  మీ భద్రాచలం వచ్చినవారందరికీ promotions ఇప్పిస్తారా మీరు ?

శ్రీమతి ఎ వాణీ రమణారావు  కాదండి నూగూరు తాలూకా రంప చోడవరం తాలూకాలో Tahsildar ని post చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి  ఎప్పుడూ అర్హత గలవారికే promotions ఇస్తున్నాం అర్హత లేనివారికి promotions ఇవ్వడంలేదు

మిస్టర్ స్పీకర్  అదికాదు అక్కడ Deputy Tahsildar ని వేయకుండా Tahsildar ని వేస్తారా ? అని ప్రశ్న

శ్రీ కె వి రంగారెడ్డి  ఆ భోగట్టా లేదండి

శ్రీ పి సుందరయ్య (గన్నవరం)  అధ్యక్షా అక్కడ వేసిన డిప్యూటీ తహశీలుదారుకి తగిన సామర్థ్యం క్వాలిఫికేషన్లు లేవు కనుక తగిన సామర్థ్యం క్వాలిఫికేషనులు ఉన్నవారిని వేస్తారా అని ఆమె ప్రశ్న Promotions సంగతి కానేకాదు

శ్రీ కె వి రంగారెడ్డి  అట్లా జరగదండి తగిన qualifications ఉంటేనే ఇస్తారు లేకపోతే వారిని వేయరు

శ్రీమతి పి వాణీ రమణారావు  ఆయన డిప్యూటీ తాహశీలుదారుల list లో కూడా లేరండి list లో లేనివారిని వేయకూడదు ?

మిస్టర్ స్పీకర్  List లో ఉన్నారో లేదో మీకు ఎట్లా తెలుస్తుంది ?

### *Construction of a canal in Tadipatri town*

1058—

*1622 Q —*Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli)* Will the hon Deputy Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Government constructed a canal called Sajjaladinni kalva (of Kottakalva)

in Tadipatri town, Ananthapur district with ¼ contribution of the ayacutdars in 1959,

(b) whether it is also a fact that Tadipatri Tahsildar in his L Dis 112/51, dated 26 4 1951 and Rc 4629/51 (H 3) dated 4 10 51 communicated the consent of the concerned parties about the water adjustments,

(c) whether the canal was closed,

(d) if so why, if not, what was the ayacut under the canal?

*Sri K V Ranga Reddy*

(a) Yes, Sir

(b) Yes, Sir

(c) No Sir On representation received from the Sajjaladinne pera Kalva Ryots Association, the Government have issued orders to maintain status quo of the channel and to see that the channel is neither allowed to be dug nor demolished nor filled up

(d) Such orders were considered necessary till the appeal petition filed against the Board's orders is disposed of There is no registered ayacut localised under Kotta kalva But at the time of its restoration, it was desigend to benefit an extent of 119 23 acres only For Fasli 1369 Ac 145 73 were cultivated under it

(ఎ) నిజమే

(బి) నిజమే

(స) సజ్జలదిన్నె రైతులవద్దనుండి విన్నపములద్వారా సదరు కాలవ యథాస్థితిలో ఉంచాలని ఆర్డర్లు ఇవ్వడం అయినది బోర్డు ఉత్తరువులపై అపీలు విచారించువరకు అట్టి ఉత్తర్వులు అవసరం అయినందువల్ల ఆర్డర్లు ఇవ్వడం జరిగింది సదరు కాలవక్రింద registered ఆయకట్టులేదు కాని 119 ఎకరముల 28 సెంట్లు భూమికి నీటిసరఫరా గురించి సదరు కాలవ త్రవ్వబడింది 1369 వ ఫసలీలో 195 ఎకరముల 78 సెంట్లు సాగయింది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా ప్రభుత్వం మీరు contribution ఇస్తే కాలవ త్రవ్విస్తామన్నారు ప్రజలు contribution ఇచ్చారు గవర్నమెంటు కొంత ఖర్చుచేస కాల్వ త్రవ్వించి తరువాత నీరుపారడానికి వీలు లేదని orders ఇచ్చారు అలా ఎందుకు చేశారో ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

శ్రీ కె వి రంగారెడ్డి ప్రభుత్వం ఆలోచించే పరిష్కారం చేశారు కాలవ ఉన్న పరిస్థితిలో ఉంచాలని orders ఇచ్చారు

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు (తాడిపత్రి) అధ్యక్షా సజ్జలదిన్నె కాలవ కొత్తకాలవక్రింద ఒక బ్రాంచి అది రినొవేట్ చేసేముందు 180 ఎకరాలు రినొవేట్ చేశారు Technical opinion మీద scheme sanction చేసి కొంత త్రవ్వారు అయితే నీరు ఉన్న ఆయకట్టుకే చాలడంలేదు Electricity pumps తో కూడ సప్లయి చేస్తున్నారు అది బోర్డు దృష్టికి తేవడం జరిగింది Executive Engineer ఇపుడున్న ఆయకట్టుకే నీరు చాలడంలేదని opinion ఇచ్చారు అది గవర్నమెంటు లెవల్‌లో ఉన్నది కనుక ఆయకట్టు దెబ్బ తినకుండా additional sources ఏమయినా ఉంటే వాటిని divert చేసేట్లు చూస్తారా ?

శ్రీ కె వి రంగారెడ్డి ఆయకట్టుకు నీరు చాలదని Engineer s opinion ఇచ్చినమీదటనే ప్రభుత్వం ఈ విధంగా orders ఇచ్చి విచారణ చేసింది అందులో తప్పకుండా న్యాయం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను

శ్రీ టి రామచంద్రారెడ్డి (పుట్లూరు) అధ్యక్షా కొత్తకాలవ నిర్మాణానికి ప్రభుత్వం ఎంతడబ్బు ఖర్చుచేసింది ?

మిస్టర్ స్పీకర్ ఏదో చేసింది మీరంతా కలసి ఆపు చేయించారుకదా !

శ్రీ టి రామచంద్రారెడ్డి కాదండి డబ్బు ఖర్చు చేసేముందు నీరు ఉన్నదా లేదా అనేది తెలుసుకునే ఖర్చు చేశారా ?

మిస్టర్ స్పీకర్ అప్పటి ఇంజనీర్లు వ్రాశారు తరువాత objections వచ్చిన తరువాత విచారణ చేస్తున్నారు

శ్రీ టి రామచంద్రారెడ్డి సుమారు 70 000 రూపాయలు ఖర్చుచేశారు ఈ 70 000 రూపాయలు ఖర్చుచేసినా వారికి నీరు ఇవ్వలేకపోయారనేది ఆలోచించాలికదా !

మిస్టర్ స్పీకర్ అసలు దెబ్బ తినకుండా ఉంటేకదా! చేసేది

శ్రీ టి రామచంద్రారెడ్డి డబ్బు ఖర్చుచేసేముందు మనం ఎందుకు ఆలోచన చేసుకోకూడదు ?

(No answer)

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు అధ్యక్షా ఇది abandoned source

*Mr Speaker* No answer is necessary

## *Electricity to Chintalapudi*

1059—

* 618 (A) Q —*Sri N Srinivasa Rao* (*Tadepalli Gudem Reserved*) Will the hon Minister for Public Works be pleased to state

when the electricity scheme will be extended from Eluru to Chintalapudi in West Godavari District ?

*The Minister for Public Works* (*Sri A Satyanarayana Raju*) The scheme has been sanctioned and the work taken up

ఈ విద్యుచ్ఛక్తి పథకం మంజూరయి పని ప్రారంభించడం కూడా జరిగింది

శ్రీ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షా పని ప్రారంభించడం అంటే చింతలపూడి తాలూకా మొత్తానికి ఒక గ్రామానికి మాత్రమే electricity వచ్చింది తరువాత ఏయే ప్రాంతాలను extend చేస్తారో వివరాలు తెలుపుతారా ?

మిస్టర్ స్పీకర్ వరుసగా చేసుకుంటూ పోతారు

## *Reservoir on Thimmapuram Togu*

1060—

*930 Q —*Sri S V K Prasad* [*Put by Sri D Narasayya*] (*Huzurnagar*) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether the Government received a petition on 18 7-1960 from the ryots of Tribal area in Mulug Taluq, Warangal District through Sri S V K Prasad M L A and Sri S Rajeswara Rao, M L A requesting the Government to construct a reservoir on Timmapuram Togu , and

(b) if so, the action taken thereon ?

*Sri A Satyanarayana Raju*

(a) Yes, Sir

(b) The matter is under investigation

(ఎ) అందింది

(బి) ఈ విషయం పరిశీలనలో వున్నది

## *Electricity to Satyavedu Taluk*

1061—

* 1287 Q —*Sri P Gopalu Reddy* (*Satyavedu-General*) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether Government sanctioned a sub-station for supply of electricity to Satyavedu taluk of Chittoor District at Nagalapuram ,

(b) if so, when will this work be taken up for execution and completed , and

(c) will this one sub station office for supply of electricity for the entire taluk of Satyavedu be enough ?

*Sri A Satyanarayana Raju*

(a) No, Sir

(b) & (c) Do not arise

రాష్ట్రీ విద్యుచ్ఛక్తి బోర్డు Chief Engineer గారు నాగాపురంవద్ద sub-station నిర్మించడానికి ప్రభుత్వంవారు ఇంకా మంజూరు చేయలేదు సదరుస్థలంలో ఒక sub station నిర్మించాలనే ప్రతిపాదన ఆలోచనలో ఉన్నది ప్రతిపాదన తుదిరూపం రాగానే నాగులాపురంవద్ద sub-station నిర్మించే విషయంలో తగు చర్యలు తీసుకుంటాము ఇపుడు ప్రతిపాదనలో ఉన్న sub station సత్యవీడు తాలూకాలో చాల భాగంవరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తుంది కాని తాలూకా అంతా చేస్తుందా అంటే అనుమానాస్పదం

శ్రీ పి గోపాలురెడ్డి అధ్యక్షా ఈ sub-station నిర్మాణం ఆలస్యమైన కారణంగా అక్కడ విద్యుచ్ఛక్తి విస్తరింపచేయడానికి అవకాశాలు లేకుండా పోతాయి కాబట్టి అతిశీఘ్రంగా దానిని మంజూరుచేసి నిర్మించేట్లు చూస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు సాధ్యమైనంత త్వరలో చేస్తామని చెప్పాను

శ్రీ పి రాజగోపాలనాయుడు దానిని ప్రారంభించడానికి గల technical objections ఏమిటి ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు పరిశీలన అంటే చాలా భాగాల్లో జరుగుతుంది Field లో జరిగినాక examination ఉంటుంది Chief Engineer గారి పరిశీలన కొంత ఉంటుంది అవయిన తరువాత పని ప్రారంభిస్తారు

## *Mopadu Reservoir*

1062—

*1630 Q —*Sri K Venkata Reddy* (*Nandipadu*) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether it is a fact that a memorandum has been submitted to the Minister for Irrigation in April 1959 from Sri Nandi Reddy Seshaiah, Secretary of Mopadu Reservoir Irrigation Committee of Kanigiri Taluk, Nellore District requesting to construct a supply channel to Mopadu Reservoir from the river Paleru, and

(b) if so, the action taken thereon ?

*Sri A Satyanarayana Raju*

(a) No, Sir

(b) Does not arise However proposals for supplementing the waters of Mopad Reservoir with the waters of the Paleru river are under consideration of the local officers

(ఎ) లేదు

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నము కాదు కాని పాలేరు నదిలోని నీటిని మోపాడు reservoir లోనికి తెచ్చి వృద్ధిచేయటానికి ప్రతిపాదనలు స్థానిక ఆఫీసర్ల పరిశీలనలో ఉన్నవి త్వరలోనే చర్య తీసుకుంటాము

శ్రీ కె వెంకటరెడ్డి ఈ ప్రాజెక్టు నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల కంటే పెద్దది దీనిక్రింద 12 వేల 600 ఎకరాలు registered ayacut ఉన్నది పైగా ప్రతి సంవత్సరము కూడ అక్కడ పంటలు లేకపోవడము జరుగుతున్నది remission కూడ ఇవ్వడ మవుతున్నది దీనిని గురించి ప్రజలు ఎన్నో అర్జీలు పెట్టారు అవి అన్నియు ఏ డిపార్టుమెంటుకు పోయినవో ఏమో తెలియదు ఈ విషయాన్ని దర్యాప్తుచేసి త్వరలో పూర్తిచేయటానికి చూస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు సమాధానము చెప్పాను గదా

శ్రీ షేక్ మౌలాసాహెబ్ అధ్యక్షా, ఈ విషయమును గురించి నంది రెడ్డి శేషయ్యగారి ఎటిషను మీద నేను endorse చేసి మంత్రిగారికి స్వయముగ ఇచ్చాను కాబట్టి దీనిని త్వరలో initiate చేయించి ఇంత amount అవుతుంది ఇన్ని ఎకరాలకు నీరు సప్లయి అవుతుంది, ఇంత ఆదాయము వస్తుంది అనే వివరాలు సేకరిస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు గారు సభ్యులు ఎటివను ఇచ్చినమాట నిజమే దానిపైన చర్యలు తీసుకున్నాము సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయటానికి ప్రయత్నిస్తున్నాము

*Railway line from Kothagudem to Bhadrachalam*

1063—

*1798 Q —*Sri Md Tahasil [Put by Sri K L Narasimha Rao (Yellandu General)]* Will the hon Minister for Public Works be pleased to state

(a) whether there is any proposal to extend the Railway line from Kothagudem to Bhadrachalam during the Third Five Year Plan,

(b) if not, wh r he Government propose to lay this 20 miles long railway line far the convenience of the pilgrims to the Srirama Temple at Bhadrachalm, and

(c) whether the Government propose to get the matter examined in the light of the proposed fertilisers factory at Kothagudem?

*Sri A Satyanarayana Raju*

(a), (b) & (c) This Government have proposed to the Government of India, among others, the laying of a new Railway line from Kothagudem to Visakhapatnam (Via) Bhadrachalam The response from the Government of India is awaited

కొత్తగూడెం నుండి భద్రాచలంద్వారా విశాఖపట్టణమునకు ఒక రైల్వే మార్గము నిర్మాణము చేయవలెనందిగా కేంద్రప్రభుత్వమునకు రాష్ట్రప్రభుత్వము ప్రతిపాదనలను నివేదించడము జరిగింది వారి సమాధానం కొరకు నిరీక్షిస్తున్నాము

శ్రీ కె ఎల్ నరసింహారావు కేంద్రరైల్వేశాఖవారి ప్లానులో ఈ proposal ఉన్నట్లుగా ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ ఎ సత్యనారాయణరాజు ఇంకా ఆ సమాచారము ప్రభుత్వానికి అందలేదు

శ్రీ కె ఎల్ నరసింహారావు ఇది finalise అయినదని తెలిసినను ఆ లైను వేయటానికి వారు ఆలోచిస్తున్నట్లుగా ప్రభుత్వానికి ఏలాంటి information అందలేదా?

మిస్టర్ స్పీకర్ సమాచారము ఏమీ అందలేదని చెబుతూనే ఉన్నారు గదా

## *Scripts to Koya and Yerukala Languages*

1064—

*1190 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether the Government propose to take steps for the introduction of scripts to Koya and Yerukula languages, and

(b) if so, the steps so far taken by the Government in this regard ?

*The Minister for Education and Transport* (*Sri S B P Pattabhi Rama Rao*)

(a) No, Sir

(b) Does not arise

శ్రీ ఎస్ కాశిరెడ్డి అధ్యక్షా కోయవారు ఎరుకలవారు చాలా వెనుకబడినవారు చదువు రానివారు పత్రికలు వగైరా చదువుకోటానికి అవకాశము వారికి కలుగజేయటానికి వీలు లేకుండా పోతున్నది మనకు స్వతంత్రమువచ్చి 15 సంవత్సరములు అయినను వారియొక్క భాషలకు లిపిని introduce చేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తూందా ?

శ్రీ యస్ బి పట్టాభిరామారావు వారికి తెలుగు భాషను ఎట్లాగు నేర్పిస్తునే ఉన్నాము వారియొక్క భాషలకోసము లిపి సంస్కరణకొరకు ఒక కమిటీని వేశాము ఆ కమిటీవారు ఈ విషయాన్ని గురించి చర్చించారో లేదో తెలియదు వారి భాషలు వ్రాతమూలంగా పెట్టాలంటే చాలా ప్రయాసముతో కూడినది ఆ భాషలు వ్రాయటానికి వాడుకలో లేవు ఎవ్వరికీకూడ తెలియవు తెలుగుభాషనే వారికి నేర్పిస్తున్నాము గనుక తెలుగు భాషలోనే వారిని వృద్ధికి తీసుకుని రావడము మంచిదేమోనని అనుకుంటున్నాను

మిస్టర్ స్పీకర్ కాబట్టి మన దేశములో ఉన్న 14 భాషలలోనే మన దేశమును అభివృద్ధి చేయాలనే గాని ప్రతి చిన్న భాషనుకూడ అభివృద్ధికి తేవాలని కేంద్ర ప్రభుత్వమువారి పాలసీ కాదు అని తెలుస్తున్నది

శ్రీ ఎల్ లక్ష్మణదాసు అధ్యక్షా కోయ ఎరుకల భాషలను గురించి శ్రీ గిడుగు రామమూర్తిగారు పైకి తేవాలని చాలా కృషి చేశారు

మిస్టర్ స్పీకర్ అయితే ఏమి ప్రయోజనము ?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు ఆ భాషలను ప్రభుత్వము ఒప్పుకోకపోయినప్పటికినీ ఒకానొకప్పుడు మన ప్రభుత్వములో ఉన్నవారే ఆ భాషల లిపిని గురించి ప్రయత్నించారు అందువల్ల ఆ భాషలనుకూడ పైకి తేవటానికి లిపిసంస్కరణ తయారు చేయించటానికి చూస్తారా ?

మిస్టర్ స్పీకర్ ప్రభుత్వముయొక్క పాలసీ ప్రకారము 14 భాషలనే develop చేయడము తప్ప ప్రతి చిన్న భాషను గురించి తీసుకోరు అని తెలిసిన విషయమే

శ్రీ ఎల్ లక్ష్మణదాసు కనీసము మన ప్రభుత్వము ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరవచ్చునుగదా !

మిస్టర్ స్పీకర్ ఆలాంటి Policy లేనప్పుడు ఎందుకు కోరాలి ? ఈ 14 భాషలవల్ల ఇప్పటికే బాధ పడుతున్నాము ఇంకా ఎందుకు ? అందులో చాలా చిక్కులున్నవి

## Failures in the S S L C Examination

1065—

*1707 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Education and Transport be pleased to state

(a) whether any scheme has been prepared by the Government to solve the problem of more failures in the S S L C examination , and

(b) if so, the nature of the said scheme ?

*Sri S B P Pattabhi Rama Rao*

(a) No Sir

(b) Does not arise

శ్రీ ఎస్ కాశిరెడ్డి S S L C Examination కు కూర్చున్న వారిలో నూటికి అరవై డెబ్బై మంది fail అవుతూంటే ఆ failures ను తగ్గించటానికి ప్రభుత్వానికి Plan ఏమీ లేదా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు ఈ విషయాన్ని గురించి ఇదివరకే చెప్పాను ఒక జి ఓ ను కూడా issue చేయడము జరిగింది తగిన Precautionary measures తీసుకుని ఫలానవిధముగ చేస్తే మంచిదని చెప్పాము అంతకంటేవేరే చెప్పలేదు ఏమైనప్పటికినీ విద్యార్థులు చదవాలి వారి తల్లిదండ్రులు

చదివించాలి ఈ రెండూ అవసరమే అది జరగకపోతే ఏ విధముగ ప్యాసు అవుతారు ?

శ్రీ కె ఎల్ నరసింహారావు Pass చేయడములో ఇంత percentage అని నిర్ణయించి అంతవరకే pass చేయాలి అనే సిద్ధాంతము ప్రభుత్వ దృష్టిలో ఉన్నదా ? అందువల్ల తప్పటానికి కారణమేమో గుర్తించారా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు ప్రభుత్వం దృష్టిలో అలాంటి విపరీతమైన పనులు ఏమీలేవు

శ్రీ యల్ లక్ష్మణదాస్ అధ్యక్షా ఉత్తరదేశములో ఉన్న Universities లో నూటికి 80 మంది pass అవుతూంటే మన రాష్ట్రములో నూటికి 25 30 మంది కంటే pass కావడములేదు దీనికి కారణము బహుశ ఆంధ్రులకు తెలివితేటలు లేవనా లేక పరీక్షలలో లోటు ఏమైనా ఉండవచ్చునా? ఈవిషయములు ప్రభుత్వము గుర్తించకుండా విద్యార్థులు చదవలేదు అంటే ఎట్లా ? మన ఆంధ్రజాతి చాలా తెలివిఅయిన జాతే కాని ఎందువల్ల S S L C లో fail అవుతున్నారో ఎక్కడ ఏమిలోటు ఉన్నదో ప్రభుత్వము కనిపెట్టి అది సరిదిద్ది, హెచ్చుమంది pass అయ్యేటట్లుగా చూస్తారా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు అధ్యక్షా గౌరవసభ్యులు చెప్పినదానిలో నేను ఒక్క విషయములో వారితో ఏకీభవిస్తున్నాను ఆంధ్ర బాలబాలికలు చాలా తెలివైనవారే అఖండ తెలివిఉన్నవారు అందుకు ఒప్పుకుంటాను కాని కష్టించి చదవకపోతే ప్రభుత్వము మటుకు ఏమి చేయగలదు ?

మిస్టర్ స్పీకర్ అక్కడ ఉత్తరాదివారు చదివేవారనీ ఇక్కడ వీరు చదవనివారనా ? అదేమి మాట ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు కష్టపడవలెననమాట నిజమే కొన్నిచోట్లలో బాగా కష్టపడి చదివేవారు ఉన్నారు

మిస్టర్ స్పీకర్ అందుకనే వారు అడిగేది ? ఈ విషయాన్ని గురించి ప్రభుత్వము గమనములోనికి తీసుకుంటారా ? లేకపోతే, వాళ్ళఖర్మము మేము ఏమిచేయము ! అని ఊరుకుంటారా ? పరీక్షకు వెళ్ళినవారందరు తప్పితే ప్రజలకు నష్టముకాదా ?

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు అదే నేనుకూడా మనవి చేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ వెళ్ళినవారిలో నూటికి 35 మంది ప్యాసు కావడము తక్కిన 65 మంది తప్పడము—ఇంత అన్యాయము ఏ దేశములోకూడ లేదు

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు నూటికి 80 మంది ప్యాస్ ఐనారని అంటున్నారు అంతమంది ఎక్కడ ప్యాస్ అయినారో తెలియదు

మిస్టర్ స్పీకర్ America లో 80 మందికి తక్కువ ప్యాస్ అయితే ఆ గవర్నమెంటు పోతుంది కాబట్టి ఇలాంటివి సరిదిద్దటానికి ప్రయత్నించి

శ్రీ ఎల్ లక్ష్మణదాసు Punjab లో 80% results వచ్చినవి

శ్రీ ఎస్ బి ఎ పట్టాభిరామారావు అది కాదండి బాగా చదువు చెప్పాలి అని D P I గారు ఒక circular కూడా పంపించారు ఒక్క విషయములో మాత్రము అందరను ఒప్పుకోవలెనంటే- అది America లోనో మరి ఎక్కడో నాకు బాగా తెలియదు ఇతర విశ్వవిద్యాలయలలో జరిగేది ఏమిటంటే ఉదాహరణకు మద్రాసులో Annual Examinations ఇంకా రెండు మూడు నెలలలో ఉన్నవి అనగా విద్యార్థులకు Selection Examinations అని జరుపుతారు అందులో అయిదు ఆరు మార్కులు వచ్చి తప్పక fail అవుతాడు అని అనుమానించినవారిని పరీక్షలకు పోనివ్వకుండా నిలిప వేస్తు న్నారు తప్పకుండా ప్యాస్ కాగలడు అని అనుకున్నవారిని మాత్రమే పంపితే Passes percentage ఎక్కువ కనబడుతుంది అయితే standard కూడా చూడాలి ఇప్పుడు ప్యాసు అయిన 85 మందికి కూడా ప్యాసు అయినారన్న మాటే గాని వారికి ఉన్న standard చాలా తక్కువ ఏదీ కూడ స్వయముగ వ్రాయలేనంత స్థితిలో ఉన్నారు S S L C pass అయిన ఈ 85 మంది విషయములో కూడా పరీక్ష పేపర్లు దిద్దేటప్పుడు వారికి ఎంత knowledge standard ఉన్నది కూడ పరీక్షాధికార్లకు తెలుస్తుంది అది వారు గుర్తించాలి గదా!

మిస్టర్ స్పీకర్ అదే వచ్చిన చిక్కు అంతా ?

శ్రీ ఎస్ బి ఎ పట్టాభిరామారావు అందుకే మేము చెప్పేది విద్యార్థు లను బాగా చదివించాలి వాళ్ళు కూడా కష్టించి చదవాలి ఇవి రెండు లోప మైతే ఎవరూ ఏమి చేయలేరు ఇటీవలనే ఎప్పుడో copying system— (Interruption)

మిస్టర్ స్పీకర్ అది వేరు విషయము

శ్రీ ఎస్ బి ఎ పట్టాభిరామారావు ఏమి చెప్పినను వాళ్ళు బాగా చదవాలి వాళ్ళను బాగా చదివేటట్లు చేయాలి అదే ప్రధానమైన మార్గము

మిస్టర్ స్పీకర్ Papers దిద్దేటప్పుడు Teacher కూడ కొంత liberal గా కూడా ఉండాలి

శ్రీ ఎస్ బి ఎ పట్టాభిరామారావు నాకు తెలిసినంతవరకు Chief Examiner ను Assistant Examiner ను నేను రెండుసార్లు మీటుచేసి కొంచెము liberal గా ఉండండి అని చెప్పాను దిద్దేటప్పుడు కూడా కొన్ని మార్కులు add చేయడముకూడ ఉన్నది ప్రయత్నముమాత్రము చేస్తున్నారు

శ్రీ ఎ రాజగోపాలనాయుడు అధ్యక్షా మద్రాసులో 52% passes వస్తే ఇక్కడ 29% మాత్రమే వచ్చింది దీనివల్ల National deterioration కు ఎంతవరకు దారితీస్తుందో కూడా గమనించాలి దీనికి ఏదో కమిటీని కూడా వేశారు మరుసటి సంవత్సరము 33 పరసెంటువరకు పోయింది అంతకంటే పైకి పోలేదు కాని మద్రాసులో 52% కు తగ్గకుండా maintain చేస్తూ వస్తున్నారు కాబట్టి కుటుంబములలో ఎల్లల standard ఈ విధముగ క్రమేణా deteriorate అయిపోతే ఆఖరుకు వారు జీవనము గడుపుకోటానికి కూడ విద్య లేనివారు అవుతారు ఎందుకూ పనికిరాకుండా పోతారు గనుక ప్రభుత్వము కొంతవరకు ఆలోచించాలని అంటున్నాను

మిస్టర్ స్పీకర్ ఆఖరుకు బంట్రోతు పనికి కూడా పనికిరాకుండా పోతారు

శ్రీ ఎ గోపాలురెడ్డి అవునండి నిజమే ఈ విషయములో మాత్రము ప్రభుత్వము తీవ్రంగా ఆలోచించవలసి ఉంటుంది ప్రభుత్వము వెంటనే చర్య తీసుకోకపోతే ఆ లోపము ప్రభుత్వానిదే అంటారు

శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు ఈ విషయాన్నిగురించి తీవ్రంగానే ఆలోచిస్తున్నాము ఒక కమిటీని వేశాము వారు సూచనలు ఇచ్చారు ఆ సూచనల ప్రకారము G O issue చేశాము ఇందులో ఉన్న రహస్య మేమిటంటే విద్యార్థులు చదివితే గాని pass కారు అని తెలుసుకోవాలి

శ్రీ ఆంథోనిరెడ్డి (అనంతపూరు) అధ్యక్షా standard పడిపోవటానికి ముఖ్యకారణము విద్యార్థులు చదవకపోవడమువల్లనే రాజకీయపక్షమువారు తల్లితండ్రులు అందరు చేరి విద్యార్థులు చదివేటట్లుగా చేస్తే క్రమశిక్షణ ఉండేటట్లు ప్రభుత్వము చర్య తీసుకుంటుందా ?

శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు ఆంథోనిరెడ్డిగారు విద్యవిషయంలో అనుభవము గలవారు గనుక చెప్పగలిగారు

శ్రీమతి ఎ అమ్మన్నరాజా (అత్తిలి) అధ్యక్షా S S L C పరీక్షలలో boys కంటే girls యే ఎక్కువమంది ప్యాసు అవుతున్నారు ఈ information ప్రభుత్వము వద్ద ఉన్నదా ?

శ్రీ యస్ బి ఎ పట్టాభిరామారావు అధ్యక్షా నేను చూడనక్కరలేదు నేనే చెప్పగలను Girls తో పోలికేలేదు Girls ఎక్కువగ కష్టపడి చదువు తారు అందువల్లనే వారు ఎక్కువమంది pass అవుతున్నారు ఈ సంవత్సరం ఇచ్చిన స్కూల్సులో girls 100% pass అయిన స్కూల్సు ఉన్నవి

శ్రీమతి ఎ అమ్మన్నరాజా ఎక్కువ బాగా చదివితే ఎక్కువ బాగా results వస్తాయి అన్నమాట ఇది నిజమేనా ?

శ్రీ యస్ బి ఎ పట్టాభిరామారావు అది నిజమే వేరే చెప్పనక్కర లేదు

శ్రీ ఎన్ ఎ చెంగలరాయనాయుడు (వేపంజేరి) అధ్యక్షా పాఠశాలలలో ఎక్కడైతే మంచి ఉపాధ్యాయులు ఉంటే అక్కడ మంచి results వస్తు న్నవి నా అనుభవములో పట్టణములలో ఉన్న పాఠశాలలలోకంటే villagesలో ఉండే స్కూళ్ళలోనే ఎక్కుమంది pass అవుతున్నారు Villages లో ఉన్న స్కూళ్ళలో మంచి ఉపాధ్యాయులు ఉన్నారు పట్టణములలో లేరు అందువల్ల పట్టణములలో చదివే విద్యార్థులు తప్పుతున్నా రనుకుంటాను కాబట్టి ఉపాధ్యా యులు ఎల్లలయందు శ్రద్ధతీసుకుని చదువు చెప్పేటట్లుగా చర్యతీసుకుంటారా?

(No answer)

శ్రీ ఎ సుందరయ్య అధ్యక్షా ఇక్కడ మాకుపంచిపెట్టిన రిపోర్టులో విద్యా ర్థులు చదవకపోతే fail అవుతున్నారని ఎక్కడను వ్రాయలేదు రాజకీయ పార్టీలు అందులో ముఖ్యంగా కాంగ్రెసుపార్టీవారే వెళ్ళి జోక్యము కలుగజేసు కుంటున్నారు వారువెళ్ళి జోక్యము కలుగజేసుకున్న చోట్లలో బిడ్డలు అందరు చదవక చెడిపోతున్నారని ఉన్నది విద్యార్థులు fail కావటానికి కారణములు కొన్ని ఉన్నవి అవి ముఖ్యంగా చదవకపోవడముకాదు Schools లో Equip ment లేకపోవడము Teachers కు సరియైన జీతాలు లేకపోవడము విద్యార్థు లకు సకాలములో పుస్తకాలు సప్లయి కాకపోవడము జరుగుతున్నది ఇవిఅన్నీ లేకపోతే ఉపాధ్యాయులు ఏమిచెప్పగలరు? వారికి చదువుఎట్లాచెప్పగలరు? వీరు ఎట్లా చదువు నేర్చుకుంటారు? జి ఓ issue చేసినంతమాత్రానకాదు ఈకారణం వల్ల విద్యార్థులు fail అవుతున్నారని చెప్పకుండా మంత్రిగారు ప్రభుత్వము యొక్క లోటును కప్పుపుచ్చుకుని విద్యార్థులు చదవకపోవడమువల్ల fail అవుతున్నారని చెప్పడము సబబుకాదు అంతకంటే అర్థరహిత మైనటువంటిది మరొకటి లేదు అలాంటి సమాధానము చెప్పేదానికంటే తప్పుకోవడము మంచిది ప్రభుత్వము వేసిన కమిటీలో ఉన్నవారందరు కాంగ్రెసు పార్టీ వారే సూచనలు అన్నీ వారివే అవి అయినా ఎంత త్వరలో implement చేస్తారో చెబుతారా ?

శ్రీ ఎస్ బి ఎ పట్టాభిరామారావు కమిటీవారు చేసిన సూచనలను బట్టే D P I గారు D O issue చేశారు కాని నేను చెప్పినది అర్థము ఉన్నదే కాని అర్థరహితమైనది కాదు ఇందులో ఉన్న నగ్నసత్యము యేమిటంటే విద్యార్థులు బాగా కష్టపడి చదివితేనే గాని pass కారు అని అంటున్నాను

మిస్టర్ స్పీకర్ అది అందరికీ తెలుసు

శ్రీ ఎ సుందరయ్య ఈ రోజులలో విద్యార్థులు చదివేది ఎట్లా ఉన్నదంటే, చదవకముందు కాకరకాయ అని చదివినతరువాత కీకరకాయ అన్నట్లుగా ఉన్నది అందుకనే కాబోలు మంత్రిగారు కమిటీ రిపోర్టులు చదివి చదివి చివరికి వారు చెప్పింది ఏమిటంటే ఎల్లలు చదవకపోవడము అనేది ఒక్కటే వారికి కనబడుతున్నట్లుగా ఉన్నది

శ్రీ యస్ బి ఎ పట్టాభిరామారావు నా విషయముకూడ నేను చెబుతున్నాను నేనుకూడ చిన్నప్పుడు చదవకపోవడము వల్లనే ఒక సంవత్సరము తప్పాను

మిస్టర్ స్పీకర్ అయితే అమ్మన్నరాజాగారు చెప్పినట్లు చదివేది ఆడ ఎల్లలే కాబట్టి వారినిమాత్రమే చేర్చుకోండి

శ్రీ ఎన్ పి చంగలరాయనాయుడు Point of Order Sir

మిస్టర్ స్పీకర్ అక్కరలేదు కూర్చోండి

శ్రీ ఎన్ ఎ చంగలరాయనాయుడు లేదండి నా ప్రశ్నకు సమాధానము మంత్రిగారు చెప్పలేదండి నన్ను అక్కరలేదు కూర్చోండి అంటే ఎట్లా ? నా హక్కులకు భంగము కలుగుతున్నదండి నా హక్కులకు భంగముకలిగేటప్పుడు మేము ఈ సభలో కూర్చొని ఏమి ప్రయోజనము ? నా ప్రశ్నకు జవాబు మంత్రిగారు చెప్పలేదు

మిస్టర్ స్పీకర్ చెప్పారు

శ్రీ ఎన్ ఎ చంగలరాయనాయుడు చెప్పలేదండి

మిస్టర్ స్పీకర్ అదివరకు చెప్పిన జవాబు చాలు

శ్రీ ఎన్ పి చంగలరాయనాయుడు మంత్రిగారు జవాబు చెప్పనేలేదండి?

మిస్టర్ స్పీకర్ Please sit down ఇచ్చిన జవాబు చాలు నేను కూర్చోమంటున్నానుగదా ! కూర్చోండి No more questions There is no Point of Order I request you to sit down I go to the next question

### *Multi-Purpose Development Block of Narasampet*

1066—

*1317 Q —*Sri S V K Prasad* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) the amounts spent under each of the various heads in the multipurpose development block of Nara sampet, Warangal district till now against the amounts provided for, and

(b) the number and names of the irrigation works sanctioned under the above block ?

*The Minister for Plann ng and Information (Sri P Ranga Reddy)*

(a) The amounts provided and spent under each of the Development heads in the Multipurpose Develop ment Block of Narasampet Warangal District, till now are

| Head of Development | Provision for the programme period of 5 years | Expenditure incurred from the inception i e (1-4-57) upto 30-11-1960 |
|---|---|---|
| | Rs | Rs |
| Project Headquarters | | |
| (a) Personnel | 4,50,000 | 4,15 688 |
| (b) Transport<br>(c) Office equipment furniture etc | 1,20,000 | 81,068 |
| (d) Project Office seed stores Information Centre | 30 000 | 18,165 |
| (e) Staff quarters | 1,00,000 | 64,718 |
| 2 Animal Husbandry and Agriculture Extension | 1,50 000 | 75 050 |
| 3 Irrigation and Reclamation | 4,00,000 | 1,26,441 |
| 4 Health and Rural Sanitation | 2 00 000 | 65,448 |
| 5 Education | 78,500 | 48 956 |
| 6 Social Education | 75,000 | 53 511 |
| 7 Communications | 3,96,500 | 70 367 |
| 8 Rural Arts, Crafts and Industries | 2,00 000 | 1,06 694 |
| 9 Cooperation | 2 00 000 | 70 019 |
| 10 Rural Housing | 2,50,000 | 30 600 |
| 11 Miscellaneous | 50 000 | — |
| Total | 27,00,000 | 12,26,725 |

(b) The number of irrigation works sanctioned are 20 Their names are

1 Laying ring bund in front of breach of Kottacunta, Gajulghat

2 Repairs to Kottucunta, Demervencha

3 Restoring Kottucunta, Gajulghat

4 Restoring Raicunta, Gajulghat

5 Restoring Edulacheroo, Bhudheraopet

6 Kottacheroo, Bhupatipet

7 Restoring Ooracheroo, Mathawada

8 Repairs to Dameracheroo, Rampur

9 Restoring Laxmidevicunta, Medepalli

10 Restoring Mangalcunta, Sadireddipalli

11 Restoring Ooracunta, Jangamvanigudem

12 Dasaricunta, Tativarivempalli

13 Large tank, Valbelli

14 Repairs to Sluice of Koreducunta, Pogullapalli

15 Restoring Ooracunta, Tadvi

16 Restoring Ooracheroo, Beerelli

17 Restoring Medaramcheroo, Medaram

18 Restoring Kummaricunta, Papkapur

19 Restoring Vemulacunta, Chelpak

20 Repairs to Ooracheroo, Muppampalli

శ్రీ ఎస్ వి కె ప్రసాద్ అధ్యక్షా మంత్రిగారు జవాబులో ఇచ్చిన వివరాలు అన్ని Table పైన పెట్టించినట్లయితే మేము చూచుకునేవారము మాకు బాగా అర్థమయ్యేది కాని ఒక్క విషయము మాత్రము తెలియజేయ దలచుకున్నాను Heads of Departments యొక్క Expenditure చూస్తే చాలా తక్కువగనే ఖర్చు అయినది అందులో ముఖ్యంగా Irrigation క్రింద దాదాపు నాలుగు లక్షలు Allot చేస్తే ఒక లక్ష ఇరవై వేలు మాత్రమే ఖర్చు అయినది అది ఆరంభించి అయిదు సంవత్సరములు అయిపోయింది ఒక సారి extend కూడా చేశారు ఇంతకాలము జరిగిపోయిన తరువాత నాలుగులక్షలు కేటాయించిన మొత్తములో 1 లక్షల 20 వేలు మాత్రమే ఖర్చు చేస్తే మిగత సొమ్ముకూడ ఖర్చు పెట్టి పనులు ఎందుకు చేయలేదు చెబుతారా ?

శ్రీ పి రంగారెడ్డి అది అసలు 1955 లో ప్రారంభించబడినదని చెప్పి నప్పటికినీ Actual గా ప్రారంభించింది 1957 లోనే ఆ విధముగ ఒక సంవత్స రము పైగా దాటిపోయింది పైగా అది అడవిప్రాంతం పోవటానికి రోడ్లు

లేవు చెట్లుకొట్టి దారి చేసుకొని పోవాలి అంతేకాకుండా అక్కడ సంవత్సరములో ఆరు మాసములకంటే ఉండి పనిచేయటానికి వీలు లేదు వానకాలములో వాగులు పారుతవి అది అంతా Clear చేస దారిచేసుకోటానికి రెండేళ్ళయినది ఈ సంవత్సరము పోయిన సంవత్సరము మాత్రమే కొంతవరకు చురుకుగా పని జరుగుతున్నది అయిదు సంవత్సరములు అయినను పని నిలిపివేయకుండా మరొక సంవత్సరము వరకు కాలము పొడిగించి ఈ సంవత్సరము లోపల ఇచ్చిన Allotment అంతా ఖర్చు చేయటానికి చూస్తాము

ఒక గౌ సభ్యుడు దానికి హెడ్ క్వార్టర్సు నరసన్నపేటలో పెట్టారు ఇదివరకు ఎన్నోసార్లు అక్కడనుంచి తప్పించి దేనికి దానికి separate గా పెట్టాలని proposal ఉన్నదని విన్నాను అక్కడ ఒక బి డి ఓ ను పెట్టి funds కూడ separate గా పెట్టి ఖర్చు చేస్తామని అన్నారు ఆ విషయము ఏమైనా ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

శ్రీ ఎ రంగారెడ్డి దీనికి ప్రత్యేక ప్రశ్న వేయాలి

## District level Plan Evaluation Agencies

1067—

*1595 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) is there any proposal with the Government to create District level Plan Evaluation Agencies during 1961 62, and

(b) if so, the details of the agencies ?

*Sri P Ranga Reddy*

(a) No, Sir

(b) Does not arise

శ్రీ పి రాజగోపాలనాయుడు అధ్యక్షా ఈ Blocks అన్నికూడా ఏర్పాటు అయి చాలా రోజులు అయినది అక్కడ పనిచేస్తున్న విధానము గురించి చాలా సంశయములు ఉన్నవి ప్రభుత్వానికికూడ తెలుసును అందువల్ల దీనిని evaluate చేస్తే చాలాబాగా ఉంటుంది అందులో ఏమైనా mistakes ఉంటే correct చేయటానికి వీలు అవుతుంది ఇటీవలనే మంత్రిగారుకూడా దీనికి ఒక evaluation committee ని వేయబోతున్నామని చెప్పారు జిల్లా స్థాయిలో కాక పోయినా బ్లాకు స్థాయిలోనైనా వేయబోతామని అన్నారు ఆవిధముగ కాకుండా జిల్లా స్థాయిలోనే పెట్టి ఇప్పుడు ఉన్న కమిటీలకు అధికారం ఇవ్వటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ రంగారెడ్డి జిల్లా స్థాయిలో Evaluation Committee ని వేశారా అంటే దానికి No అని సమాధానము చెప్పాను state level లోనే వేస్తున్నాము అని ఇదివరకే చెప్పాను బలవంతరాయ మెహతా గారినికూడా ఆహ్వానించి వారి అధ్వర్యం క్రింద ఒక కమిటీని వేసి మన రాష్ట్రములో జరిగిన కార్యక్రమాలను పరిశీలింప జేయాలని చూస్తున్నాము అది జరుగుతుంది జిల్లా లెవెల్ లో ప్రత్యేకంగా ఒక Evaluation Committee ని వేసే ఆలోచనలేదు కాని జిల్లాపరిషత్తులక్రింద ఉన్న standing committees నే ఆ work అంతా review చేయండి అని చెప్పాము చేయడమే కాకుండా Pre-Extension stage లో ఉన్న Blocks stage I కు జరిగిన పనిని పరిశీలించడానికి వెళ్ళవలెనా లేదా అని చెప్పే అధికారము కూడా జిల్లా పరిషత్తులకు సంబంధించిన standing committees కు ఇచ్చాము అట్లాగే stage I కాగానే అక్కడ పూర్తిపని జరగకుండా ఇంకా కొంత time కావాలి ఇప్పుడే stage II చేయనక్కరలేదు అని సూచన చేస్తే దానికికూడ అక్కడ జరిగిన Block work Evaluate చేస్తే చేయించండి అని చెప్పాము కాబట్టి ఆ కార్యక్రమము ఇదివరకే చేయటానికి వీలు అవుతుంది గనుక దీనికి ప్రత్యేకంగా ఒక కమిటీ అవసరము లేదని అంటున్నాను—

"The Government have ordered that the Standing Committee I of Zilla Parishad in each District which is in charge of Planning and Community Development Programme should function as District Evaluation Committee "

## *Jeeps to the District Statistical Officers*

1068—

*1596 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) whether there is any proposal with the Government to supply Jeeps to the District Statistical Officers in view of the increased work , and

(b) whether the State Government approached the Central Government to give grant towards the purchase of Jeeps for the Statistical Officers ?

*Sri P Ranga Reddy*

(a) No, Sir

(b) Does not arise

## *Calculation machines to the officers of the District Statistical Officers*

1069—

*1598 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) whether there is any proposal with the Government to supply calculating machines to the offices of the District Statistical Officers, and

(b) if not, the reasons therefor ?

*Sri P Ranga Reddy*

(a) & (b) Calculating machines are available in all the offices of the District Statistical Officers of the Telangana area, as they were supplied by the former Hyderabad Governmet to the Statistical Inspectors who are attached to the respective District Statistical Officer's offices The question of supplying these machines to the District Statistical Officers in the Andhra area also is under consideration by the Director, Bureau of Economics and Statistics

శ్రీ ఎ రాజగోపాలనాయుడు Calculating machines అవసరమని ఒక principle ఆమోదించి యున్నారు ఇప్పుడు monetary విషయం కన్సిడరేషన్‌లో ఉన్నదా ? లేక మళ్ళీ principle విషయంకూడ కన్సిడరేషన్‌లో ఉన్నదా ?

శ్రీ ఎ రంగారెడ్డి సూత్రానికి సంబంధించి కన్సిడరేషన్‌లో లేనట్లున్నది డబ్బునుగురించి తటపటాయిస్తున్నారు

## *Conference of the Zilla Parishads at Hyderabad*

1070—

*1739 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Planning and Information be pleased to state

(a) whether the Government examined the suggestions and decisions taken at the conference of the Zilla Parishads recently held at Hyderabad, and

(b) if so, the action taken by the Government thereon ?

*Sri P Ranga Reddy*

(a) Yes, Sir

(b) Action has been taken wherever necessary

శ్రీ యస్ కాశిరెడ్డి జిల్లాపరిషత్తుల కాన్ఫరెన్సులో చేసిన సూచనలు నిర్ణయాలలో ప్రధాన అంగాలు ఏమిటో చెప్పగలరా ?

శ్రీ పి రంగారెడ్డి అది పెద్ద విషయం ఇంకొక ప్రశ్నవేస్తే information తెప్పించి టేబుల్ పైన పెడ్తాను

మిస్టర్ స్పీకర్ టేబుల్ మీద పెట్టించండి

## *Co-operative Agricultural Farms*

1071—

*1745 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Endowments and Co operation be pleased to state

(a) the number of Co operative Agricultural Farms in the State at present ,

(b) the extent of land under cultivation under the said farms , and

(c) the number of the said farms established during 1960–61 ?

*The Minister for Endowment and Co-operation (Sri K Chandramouli)*

(a) There are 14 Co-operative Collective Farming Societies and 14 Co-operative Joint Farming Societies in this State, at present

(b) The extents of land brought under cultivation by the Co operative Collective Farming Societies and by Co-operative Joint Farming Societies are 2,967 and 1,233 acres respectively

(c) Three such societies were established during 1960–61 (One Co-operative Collective Farming Society and 2 Co-operative Joint Farming Societies)

శ్రీ కె ఎల్ నరసింహారావు Collective Farming Societies కు Joint Farming Societies కు తేడా ఏమిటి ?

శ్రీ కె చంద్రమౌళి Collective Farming Societies అంటే స్వంతానికి భూములకు పట్టాలు లేకపోయినా గవర్నమెంటు భూములు తీసుకొని

కొంతమంది సభ్యులు కలిపి collective గా సొసైటీక్రింద ఉండి అనగా individual హక్కు లేకుండా సొసైటీ హక్కుతో చేయటం— Collective Farming అంటారు Individuval గా హక్కు ఉన్నవారందరు కలిసి సమిష్టిగా వ్యవసాయం చేయటం Joint Forming Societies అంటారు

శ్రీ ఎ రాజగోపాలనాయుడు Co operative అనేది తీసివేసి Collective Farming Joint Farming చేయవచ్చుకదా ? Co-operative అనేది తీసివేస్తారా ? తరువాత యిప్పుడుఉన్న Co-operative Farming Societies యొక్క administration reports సభవారికి అందజేస్తారా?

శ్రీ కె చంద్రమౌళి వారి మొదటిప్రశ్న కో-ఆపరేషన్ అక్కర లేదు అనేది స్వతంత్రపార్టీ వారి అభిప్రాయం Co operation ఉండాలనేది కాంగ్రెసుపాలసీ వారి అభిప్రాయం ప్రకారం కాంగ్రెసు మంత్రివర్గం చేయుటకు వీలులేదు వారి రెండవ పాయింటుకు సంబంధించి statistics యిప్పుడు చెప్పలేను

మిస్టర్ స్పీకర్ ఒక జనరల్ రూల్ లోక్‌సభ స్పీకర్‌గారు చెప్పారు గవర్నమెంటు మేనేజ్‌మెంట్ క్రింద ఉన్న ఆర్థిక సంస్థలు గవర్నమెంటు interest ఉన్న ఆర్థిక సంస్థలు, వాటన్నింటియొక్క అడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సు అన్నీ ఎప్పటికప్పుడు ఇక్కడ అసెంబ్లీలో ఇవ్వటం ప్రభుత్వంయొక్క డ్యూటీ అని చెప్పారు అదే నేను మళ్ళీ మంత్రివర్యులకు చెబుతున్నాను—

శ్రీ కె చంద్రమౌళి అట్లాగే యీ తడవ యిస్తాము

శ్రీ కె అప్పారావు Collective Farming Societies కు యిచ్చిన భూములు మెంబర్సు సాగు చేయనప్పుడు ఆ భూములను విడుదల చేయిస్తారా?

శ్రీ కె చంద్రమౌళి భూమినంతా ఒక సంవత్సరంలో సాగుచేయలేక పోవచ్చును ఒకస్కీము ఉంటుంది అసలు సాగుచేయలేకపోతే ఆ సొసయిటీయే ఉండదు

## *Development of Telangana*

1072—

*1774 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Finance and Law be pleased to state

(a) whether it is a fact that nearly Rs 21 00 crores out of the amount allotted for the development of Telangana have not been utilized, and

(b) if so, the reasons therefor ?

*The Minister for Finance and Law (Sri K Brahmananda Reddy)* The Government have recently issued a White Paper on the Development of Telangana (copies of which have already been supplied to the Members of this House) The position of Telangana surpluses and the Telangana securities and their utilization is fully explained in this document

శ్రీ ఎ హెచ్ రాజేశ్వరరావు తెలంగాణాకు సంబంధించిన మిగులు 9 కోట్లు ఇన్ని సంవత్సరాలుగా ఖర్చు పెట్టకుండుటకు కారణం ఏమిటి?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రతిసంవత్సరం ఎట్లా ఖర్చు పెడుతున్నదీ white paper చూచే ఉంటారు

శ్రీ కె ఎల్ నరసింహారావు మిగిలిన 9 కోట్లు ఎక్కడ ఉన్నవో సెలవిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నా బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పాను తెలంగాణా సర్ ప్లసెస్ సెక్యూరిటీస్ ఏ విధంగా ఖర్చుపెట్టాలనేది తెలంగాణా రీజియనల్ కమిటీవారు ప్రభుత్వం వారిని ఆలోచించి ఎట్లా phase చేయాలి ఎట్లా ఖర్చు పెట్టాలి అనేది నిర్ణయించాలి

మిస్టర్ స్పీకర్ బడ్జెట్ లో అయిపోయిన విషయాలు మళ్ళి యిక్కడ allow చేయను

## *Anti-Malarial Measures in Warangal City*

1073—

*1316 Q —*Sri S V K Prasad* Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether any anti-malarial measures are being taken in Warangal city by the Government of the Municipality,

(b) if so, what are they, and

(c) the money alloted for those measures in the Municipal budget or granted by Governmet for this purpose during 1956 to 60 ?

[*The Minister for Social Welfare deputised the Minister for Health and Medical and answered the questions*]

*The Minister for Social Welfare (Srimathi Masooma Begum)*

(a) By the Municipality

(b) Warangal "Municipality has appointed 2 Maka dams and 12 Kamaties on permanent basis for the work relating to anti monquito measures at Hanumakonda and Mathwada from February 1960 Prior to that there was no staff and the anti mosquito measures adopted were meagre and according by D D T spraying was under taken in the few localities

After the permanent establishment, Anti larval measures were undertaken in the entire city by spraying Malaria oil wherever water stagnated and all breeding places

(c) The amount spent so far in this regard is Rs 16,265

*Sri S V K Prasad* From the information that I got myself personally, practically no measure had been taken in Warangal to fight this malarial menace there But the Minister is saying that something is being done Will she explain this discrepancy?

*Srimathi Masooma Begum* This is the only information I have on this Any other supplementary may be put

*Sri P Rajagopal Naidu* Will the hon Minister be pleased to state whether this malaria is epidemic or endemic?

*Mr Speaker* You may ask technical people, not the Minister

*Sri A B Nageswararao (Rajahmandry)* The hon Minister has stated that an amount of Rs 16,000 and odd was spent for malaria during 1956-1960 for about 5 years Does the hon Minister feel that the amount is sufficient to eradicate malaria in Warangal which is one of the important cities in Andhra Pradesh?

*Mr Speaker* She may not feel, that is the petition there unfortunately

శ్రీ యస్ కె వి కృష్ణావతారం (తాడేపల్లిగూడెము-జనరల్) అధ్యక్షా అక్కడ వాడుతున్న పౌడర్ చాలా పాతదని, అది ఎఫెక్టివ్ గా పనిచేయటం

లేదని తెలుస్తున్నది ఎలూరులో డి డి టి స్ప్రే చేయటం జరిగింది కాని దోమలు మాత్రం అలాగే ఉన్నాయి కాబట్టి మంచి పౌడర్ వాడేటట్లు చూస్తారా?

శ్రీమతి మాసుమాబేగం చూస్తాము

శ్రీ ఎన్ రాములు (బ్రాహ్మణతర్ల) మలేరియా నివారణ పథకం క్రింద డి డి టి స్ప్రే చేయటంవల్ల నల్లులు ఎక్కువ అవుతున్నాయనే విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

(జవాబు లేదు)

శ్రీ యస్ వి కె ప్రసాద్ పెద్దపెద్ద పట్టణాలలో మలేరియా నివారణ పథకాల అమలుకు అవసరమైన ఫండ్స్ ప్రత్యేకంగా కేటాయించి మలేరియా నివారణకు చర్యలు తీసుకుంటారా ?

శ్రీమతి మాసుమాబేగం ఆలోచించబడుతుంది

## *Filarial Fever*

1074—

*1727 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether any research is being conducted on the Filarial fever, and

(b) if so, whether the said research produced any results so far ?

*Srimati Masooma Begum*

(a) No

(b) Does Not arise

శ్రీ పి సుందరయ్య హెల్త్ మినిస్టర్‌గారు ఇక్కడ లేకపోవటంచేత మాకు సప్లమెంటరీ ప్రశ్నలకు సరైన జవాబులు రావటం లేదు కాబట్టి వారికి సంబంధించిన ప్రశ్నలు తర్వాత తీసుకొంటే బాగుంటుంది లేదా వారి ప్రశ్నలకు జవాబులు డైరెక్ట్‌గా గౌరవసభ్యుల ఇంటికి పంపిస్తే సరి

*Mr Speaker* The Minister for Health will please send the replies to the houses of the members

## *Health Inspector's Post at Musi Project*

1075—

* 1400 Q —*Sri B Dharmabiksham (Nakrekal)* Will the hon Minister for Health and Medical be pleased to state

(a) the reasons for not filling up the vacant post of Health Inspector at Musi Project, and

(b) whether the Government propose to appoint a Health Inspector there immediately?

*Srimati Masooma Begum*

(a) There is no post of Health Inspector at Musi Project It is presumed that the Member is referring to the post of Health Sub-Inspector sanctioned for the Musi Project The Director of Public Health could not appoint a Health Sub Inspector so far because the orders for the creation of the post have just been received by him

(b) Action is being taken to fill up the post

*Labour Welfare officers*

1076—

*1511 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) the number of Labour Welfare Officers in the State,

(b) for how many workers a Labour Welfare Officer is appointed, and

(c) the number of factories with more than 500 Labourers without a Welfare Officer?

*The Minister for Agriculture and Labour (Sri N Ramachandra Reddy*

(a) Fifty-six

(b) A Labour Welfare Officer has to be appointed in factories where 500 or more workers are employed and where the number of workers exceed 2000 one additional Welfare Officer has to be appointed for every 500 or a fraction thereof

(c) Seventeen

శ్రీ ఎ రాజగోపాలనాయుడు కార్మిక సంక్షేమం చూడవలసిన మంత్రి గారు ఇంతవరకు 17 ఫ్యాక్టరీలలో లేబర్ వెల్ ఫేర్ ఆఫీసర్స్‌ను ఎందువల్ల నియమించలేదు ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి నియమించటంలో కొంత జాప్యం జరిగింది తొందరగా నియమించవలసిందిగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడ్డాయి వారిని తొందరగా

నియమించే ప్రయత్నం జరుగుతుంది కొన్నిచోట్ల లేబర్ వెల్ ఫేర్ ఆఫీసర్స్ కొరకు ఎడ్వర్ టైజ్ చేసినారు వారిని త్వరితంగా నియమించే ప్రయత్నం జరుగుతుంది

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) ప్రభుత్వం ఒక డేట్ ఫిక్స్ చేసి ఆ డేట్ లోపల తప్పకుండా వారిని ఫ్యాక్టరీవారు నియమించాలని ప్రభుత్వం తాఖీదు పంపించటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి గౌరవసభ్యులు చక్కని సూచన చేశారు తప్పకుండా అందుకు ప్రయత్నం చేయిస్తాను

## *Flood Resistant Paddy Seed*

1077—

*1515 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) whether any flood resistant paddy seed was developed in Andhra Pradesh ,

(b) if so, whether the seeds were distributed to the peasants, and

(c) the districts where the seeds were distributed?

*Sri N Ramachandra Reddy*

(a) Yes, Sir

(b) & (c) The seeds were distributed to cultivators of Godavari delta and in parts of Visakhapatnam and Srikakulam areas, where paddy in grown in low laying pockets

శ్రీ పి రాజగోపాలనాయుడు వాటి పేరేమో చెబుతారా ? వాటి ఫలితాలేమిటో తెలుసుకొన్నారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి వెస్టుగోదావరిజిల్లా పూళ్ళ అనే ప్రాంతంలో ప్రత్యేకంగా పరిశోధన జరుగుతున్నది ఎ ఎ ఎల్ ఎ 1 ఎ ఎ ఎల్ ఎ 2 ఎ ఎ ఎల్ ఎ 3 ఎ ఎ ఎల్ ఎ 4 స్ట్రెయిన్స్ డి-క్వార్టర్ రిసెర్చి స్టేషన్‌లో పరిశోధనలు జరుగుతున్నవి మూడు స్ట్రెయిన్స్ అనుకూలంగా ఉంటాయని అందులో ఎ ఎ ఎల్ ఎ 4 ఎక్కువ అనుకూలంగా ఉంటుందని పరిశోధనలవల్ల తేలింది

శ్రీ పి రాజగోపాలనాయుడు డిమాన్‌స్ట్రేషన్ ఫీల్డులో వారు కొన్ని విత్తనాలు పంచిపెట్టారు అక్కడకూడ ఇలాంటి రిజల్ట్స్ వచ్చినాయేమో పరిశీలన చేసినారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి అక్కడనుండి ఇంకా పూర్తిగా రిపోర్ట్సు రాలేదు అయితే ఇక్కడి పరిశోధనా కేంద్రంలోని ఫలితాలు చక్కగా ఉన్నవని వాటిని మిగతా రైతులకుకూడ అందించాలనే ప్రయత్నం జరుగుతున్నది మొత్తంమీద యీ మూడు స్ట్రెయిన్స్ ఎక్కువగా ఉపయోగంగా ఉన్నట్లు తెలుస్తున్నది

### *Cart tyres to Krishna District*

1078—

* 1583 Q —*Sri Peta Bapaiah* (*Tirvur*) Will the hon Minister for Agriculture and Labour be pleased to state

(a) the number of cart tyres allotted to Krishna District during the year 1959-60, and

(b) the taluq wise number of the cart-tyres distributed?

*Sri N Ramachandra Reddy*

(a) 1765 Pairs

(b)

| Name of the Taluk | No of Pairs distributed |
|---|---|
| Vijayawada | 66 |
| Gudivada | 67 |
| Tiruvur | 6 |
| Nandigama | 21 |
| Gannavaram | 17 |
| Avanigadda | 2 |
| Masulipatnam | 3 |
| Nuzvid | 1 |
| | 183 |

శ్రీ ఎ బాపయ్య బండిపట్టాలు సామాన్యంగా మెట్ట ప్రాంతాలకు ఎక్కువ అవసరం ఉంటుంది మెట్టతాలూకాలైన తిరువూరు నందిగామ అవనిగడ్డ తాలూకాలకు చాలా తక్కువ బండిపట్టాలు వచ్చినవి మెట్టప్రాంతాలకు ఎక్కువ ఎలాట్ చేయవలసిందిగా కలెక్టర్ కు ఆర్డర్స్ పంపిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి అన్ని తాలూకాలకు అవసరమైనంత సరుకు దొరకటానికి అవకాశం చిక్కిందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు చెప్పారు కాబట్టి ఇక బండిపట్టాలకొరత ఉండదు దానిపై కంట్రోల్ తీసి

వేసినా మన్నారు డైరెక్ట్‌గా మనం ఆర్డర్స్ పంపించుకొని తెప్పించుకో వచ్చును కాబట్టి ఇకముందు ఆచిక్కు ఉండదని మనవిచేస్తున్నాను

ఒక గౌరవసభ్యుడు బండిపట్టాలు పంపకంచేసే అధికారం జిల్లా అగ్రికల్చర్ అధికారికి ఉన్నది అట్లాకాకుండా ఆ అధికారం యీ కో-ఆపరేటివ్ సొసైటీలకు ఇచ్చినట్లయితే రైతులకు చాలా అనుకూలంగా ఉంటుంది కాబట్టి వాటికా అధికారం ఇవ్వటానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి కో-ఆపరేటివ్ సొసైటీలు పంచాయితీ కమిటీలు తమ అభిప్రాయాలు పంపించాలని ఇదివరకే ఉత్తరువులు జారీచేయబడినవి వారుకూడ అవసరమైన సూచనలు చేస్తున్నారు డిస్ట్రిక్టు ఎగ్రికల్చర్ ఆఫీసర్ ఒక ప్రయారిటీలిస్టు మెయిన్‌టెయిన్ చేసి డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీకి పంపిస్తున్నారు ఆవిధంగా బండిపట్టాల పంపకం జరుగుతున్నది

శ్రీ వి విశ్వేశ్వరరావు బండిపట్టాలపై కేంద్రప్రభుత్వంవారు కంట్రోలు తీసివేసినట్లు మంత్రిగారు తెలియపర్చారు ఇక కావలసినన్ని సప్లయి అవుతాయని అన్నారు ఇకముందు ఏవిధంగా వాటిని సప్లయి చేయాలని నిర్ణయించుకొన్నారు ? రైతులు ఎవరికి ఇండెంట్ చేయాలి ? ఎగ్రికల్చర్ ఆఫీసర్‌కు చేయాలా ? లేక డైరెక్టుగా బజారులో కొనుక్కోవలసిన అవసరం ఉంటుందా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి జిల్లా మార్కెటింగ్ సొసైటీవారు తెప్పించి పంపిణీచేస్తారు వారు డైరెక్టుగా కంపెనీలతో ఆర్డర్ పంపించి తెప్పించుకొనే అవకాశం ఉంటుంది

శ్రీ ఎల్ లక్ష్మణదాసు అధ్యక్షా నేను శ్రీకాకుళంజిల్లా మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఉన్నాను మాదగ్గర స్టాకు ఉన్నది ప్రజలకుకూడ అవసరము ఉన్నది కాని పర్మిట్స్‌లేక ఆరునెలలనుండి స్టాకు అట్టేపెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడినది రైతులకు అవి ఈజీగా అందే ఏర్పాటు చేయిస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ఈమధ్యనే ఈ విషయం మాదృష్టికి వచ్చింది దానికి ఒక ఉత్తరువు జారీ చేయబడుతున్నది నిర్ణీత సమయములో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్స్ పర్మిట్స్ ఇవ్వకపోతే, మార్కెటింగ్ సొసైటీవారు పర్మిట్స్ లేకపోయినా పంపిణీచేయవచ్చునని ఉత్తరువు జారీ చేయబడుతుంది

## *Corporation for the developmet of the Small Scale Industries*

1079—

*1204 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) whether it has been decided by the Government to establish a Corporation for the development of the Small Scale Industries in the State, and

(b) if so, the investment to be made for the said purpose?

*The Minister for Small Scale and Cottage Industries and Excise (Sri K Lakshman Bapuji)*

(a) Yes, Sir It was already registered on 1 3-61

(b) Rs 50 lakhs as initial capital

శ్రీ ఎస్ కాశిరెడ్డి Corporation లో సభ్యులు ఎవరో చెప్పగలరా ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ ఇంకా నిర్ణయం చేయబడలేదు

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్) లఘుపరిశ్రమల Corporation ఏర్పాటు చేశాము అంటున్నారు సగానికిపైగా జనాభాగల స్త్రీలకు పనులు కల్పించడానికి అనువుగా కార్యక్రమాలు రూపొందించడానికి స్త్రీని దానికి అధ్యక్షురాలుగా నియమించినట్లయితే ఉపయోగంగా ఉంటుంది అది ఆలోచిస్తారా ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ ప్రస్తుతం మా దృష్టిలో ఈ industries field లో శ్రద్ధవహిస్తున్న ladies ఎక్కడా కన్పించడంలేదు వాళ్లు ఎక్కువగా handicrafts and cottage industries కు ఉపయోగపడతారేమో !

మిస్టర్ స్పీకర్ కొంతమందిని members గానైనా వేస్తున్నారా ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ అది ఇంతవరకు గవర్నమెంటు గమనించలేదు

శ్రీమతి వై సీతాకుమారి (ఖానాపూర) ఇప్పుడు సభ్యులుగా ఉండేటటువంటివారికి గాని అధ్యక్షులుగా ఉండేవారికి గాని పరిశ్రమలలో ఉన్న అనుభవాన్ని గురించి మంత్రిగారు వివరిస్తారా ? స్త్రీలకు ఏమి తెలియదు అన్నారు గదా ? ఇప్పుడున్న వారి యోగ్యతలు ఏమిటి పరిశ్రమల గురించి ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ Small Industries Development Corporation సాధారణంగా ఈ five lakhs capital investment ఉండే industries ను deal చేస్తుంది Ladies కు ఎక్కువగా అనుకూలమైనవి Cottage and Village industries అందులో State Advisory Committee Cottage Advisory Board లో కూడ ladies ను తీసుకున్నాము అంతేకాకుండా యిటీవలనే ముఖ్యమంత్రిగారి permission తో హైదరాబాదులో ఒక cottage industry shop కు ప్రత్యేకంగా ladies committee మాత్రమే పెట్టము

*Kama Reddi Tappers Society in Nizamabad*

1080—

*1429 Q —*Sri P Rajagopal Naidu* Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) whether it is a fact that a large number of tappers of Kamareddy tappers Society area in Nizamabad District applied to the Deputy Registrar of Co operative Societies, Nizamabad for the membership in the above Society ,

(b) if so, the action taken thereon ,

(c) whether it is a fact that the above Society is not distributing profits to the members since 2 years ?

*Sri K Lakshman Bapuji*

(a) Tappers of 11 villages nearby Kamareddy submitted applications to Deputy Registrar Nizamabad (East) for membership in the Kamareddy Toddy Tappers Society

(b) After scrutinising the applications 64 new Tappers were admitted into the society on 2 1-61

It is not correct to say that the society is not distributing the profits to its members The audit certi ficates for the years upto 1959-60 were issued on 2 2 61 The question of distribution of profits can only be taken up now

శ్రీ ఎ రాజగోపాలనాయుడు 64 దరఖాస్తుదారులను మాత్రమే చేర్చు కున్నాము అన్నారు పెట్టబడినటువంటి దరఖాస్తులు ఎన్ని ? వీరిని Scruti nise చేసేదానికి basis ఏమిటో తెలియజేస్తారా ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ ఆ tapper నిజంగా tapping చేస్తారా ? గీసే పనిచేస్తారా ? అనే విషయం ఒకటి రెండవది చెట్లు ఎన్ని Available గా ఉన్నాయి? మేముప్రత్యేకంగా in person meetings లో వాళ్ళకు explain చేస advise యిచ్చినది ఏమిటంటే - ఎక్కువ deserving tapper కు మొదలు chance యివ్వాలి ఆర్థికంగా బాగున్నవాళ్ళకు తరువాత అవకాశం యివ్వవచ్చు అనే base ను కూడ వాళ్ళు గమనించాలి అని ఆదేశం యిచ్చాము ఆ విధంగా అది దృష్టిలో పెట్టుకొని వారు Membership యిస్తారు

*Sri Rama Weavers Co operative Society, Avanigedda*

1081—

* 1609 Q —*Sri M Rajeswara Rao* [*Put by V Vis wesvaro Rao*] Will the hon Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) wheter it is a fact that Government recently ordered elections to Sri Rama Weavers Co operative Society, Avanigedda, Krishna District

(b) whether it is a fact that the Deputy Registrar of Co operative Societies, Masulipatam in pursuance of the orders of the Government notified the date of elections as on 30 12 1960

(c) whether it is a fact that contrary to orders of the Government the Director of Hand looms stayed the elections already notified, and

(d) if so, the reasons, thereof?

*Sri K Lakshman Bapuji*

(a) Yes, Sir

(b) The then period of supersession would expire on 10 1 61 The Deputy Registrar of Co operative Society, Masulipatam, took steps to arrange to convene the general body meeting before 31 12 60

(c) & (d) Meanwhile representations were sub mitted to Government that certain eligible members were not admitted into the society and they should have been admitted Petitions were also submitted to Government making allegations against the working of the Society

The supersession of the Managing Committee of the Board was therefore, extended for a further period of 3 months from 10-1 61 with a directive that admissions of the genuine and eligible weavers to the Society be decided and election for the Managing Com mittee be held before the end of March '61

శ్రీ వి విశ్వేశ్వరరావు (c) కి సమాధానం చెప్పలేదు Whether it is a fact that contrary to orders of this Government the Director of Handlooms stayed the election alreay notified అని ఉన్నది Director of Handlooms stay చేశారా? గవర్నమెంటువారు stay చేశారా?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ గవర్నమెంటు అని చెప్పాను గవర్నమెంటే మొదట Order యిచ్చినది Election చేయాలని Report యిచ్చిన తరువాత membership యివ్వలేదు Supersession అయినతరువాత గవర్నమెంటు ఆఫీసరు incharge గా ఉంటారు ఆ గవర్నమెంటు Officer membership యివ్వడం న్యాయం ఇవ్వలేదు అని Weavers Complaint చేసినతరువాత గవర్నమెంటు ఆఫీసర్ Super session లో Management చేస్తున్నవారికి ఆ Admissions విషయంలో తొందరగా నిర్ణయం చేయాలి మార్చిలోగా ఎలెక్షన్సు కంప్లీటు చెయ్యాలి ఈ లోగా యింకేమైన complaints వస్తే గవర్నమెంటుకు ఆ complaints అందచేయకుండా Straight గా Registrarకు forward చేయాలి అని Orders యివ్వడం జరిగింది

శ్రీ వి విశ్వేశ్వరరావు Supersession లో ఉండేటప్పుడు Super session Officer members ను చేర్పించాలి అని చెపుతున్నారు ఆ విధంగా supersession Officer members ను చేర్పించడం ఇవన్నీ చేయడానికి byelaws permit చేస్తున్నాయా ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ Supersession అయిన తరువాత Incharge of the Management గా Registrar ఎవరిని appoint చేస్తారో వారికి board కు ఉన్న అన్ని powers ఉంటాయి

### *Training in Japan to the Executive Officer of Khadi and Village Industries Board*

1082—

*1735 Q —*Sri S Kasi Reddy* Will the hon Minister for Small Scale and Cottage Industries and Exise be pleased to state

(a) whether the Government of Japan agreed to give training to Executive Officer of Khadi & Village Industries Board of Andhra Pradesh , and

(b) if so, when?

*Sri K Lakshman Bapuji*

(a) Yes, Sir

(b) In November 1960

శ్రీ ఎస్ కాశిరెడ్డి ఎంతకాలం ఈ training ఇవ్వబడుతుంది ? దానికి అయ్యే ఖర్చులు ఎవరు భరిస్తారు ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ మూడు మాసాలు training ఉంటుంది Government of India, Japan వారి agreement ప్రకారం వారు పోయి నారు State Government దీని భారం వహించదు

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) జపాన్‌కు taaining కొరకు Khadi Board తాలూకు Officer ను ఎంపించడానికి ఇండియా గవర్న మెంటువారు ఆలోచిస్తున్నారు State Government కు ఏమీ సంబంధం లేదు అన్నారు State Government అమ స్వంతనిధులు ఖర్చు పెట్టి కొంతమంది artisans ను cottage industries లో training కోసం జపాన్ పంపిస్తుందా ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ Central Government వారు కోరినప్పుడు State Government వారు కొన్ని పేర్లు పంపించారు అందులో వీరిని select చేయడము జరిగింది వీరిని పంపించారు వీరినికాకుండా non-officials ను జపాన్‌కు పంపించడం అంత అవసరంగా కన్పించడం లేదు ఇండియాలోనే చాలస్థలాలలో జపాన్ మోస్తరుగా small industries develop అయ్యాయి మొదలు వాటిని మాపెట్టాలని ప్రభుత్వం ప్రత్యేకంగా కొంత డబ్బు last year కేటాయింపు చేసినది ప్రభుత్వ ఖర్చుతో Industry study troops కూడ arrange చేయబడ్డాయి వచ్చే సంవత్సరంకూడ కొంత provision ఆ విధంగా ఉంచబడింది కొంత experience వచ్చినతరువాత అవసరం అనిపిస్తే జపాన్‌కు కూడ ఎంపించే విషయుం ప్రభుత్వం ఆలోచన చేయగలదు

శ్రీ ఎ బి నాగేశ్వరరావు 1960 నవంబరులో పంపించారు మూడు నెలలే training అని చెప్పారు మూడు నెలలే అయితే బహుశః ఈపాటికి వారు తిరిగివచ్చి ఉంటారు వచ్చిన ఆఫీసర్లచేత మన రాష్ట్రింలో వారు నేర్చు కున్న training ను శిక్షణా కేంద్రం పెట్టి ఈ రాష్ట్రింలో ఉన్నవారికి నేర్పిస్తార ?

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ November లో agree అయినారు అని చెప్పాను వాళ్ళు ఎప్పుడు పోవడానికి agree అయినారు అనేది ప్రశ్న November లో ఆ విషయం decide అయింది వారు Febraury 2nd న యిక్కడనుంచి వెళ్ళారు 16th February జపాన్ చేరారు ఇంకా వారు జపాన్‌లోనే ఉన్నారు

## SHORT NOTICE QUESTION AND ANSWERS

### *Maintenance of L I G H , Houses*

1082—A

S N Q No 2085—*Sri Rajagopal Naidu* Will hon the Chief Minister be pleased to refer to starred Q No 1228 answered on 14-12 1960 and state

(a) whether the annual maintenance charges are being worked out and collected from the hire purchasers of the Low Income Group Housing 2 room tenements and 3 room tenements at Kairatabad and Mallepally in Hyderabad City from the very first instalment, after their occupation of the said houses,

(b) whether the maintenance charges are included in the monthly instalment from the date of actual commencement of the maintenance of the houses, viz February, 1961,

(c) how the average of the monthly instalment of maintenance is worked out, in view of the fact that no maintenance was done for the last 4½ years,

(d) whether the Government propose to give any rebate in the total monthly instalment collected from the hire-purchasers, in view of the fact that there was no maintenance done between November 1956 and February 1961, and

(e) if so, how much?

*Sri D Sanjeevayya*

(a) Yes Sir

(b) No, Sir Maintenance charges are being collected from the begining i e, even before the date of first maintenance of houses

(c) The monthly instalment fixed includes charges for maintenance of the houses at 1½% annually of the cost prise of the house

(d) & (e) This will be considered by the Hyderabad Housing Board

శ్రీ పి రాజగోపాలనాయుడు ఆ ఇళ్ళను సరిగా మెయిన్‌టెయిన్ చేయక పోవడంవలన అవి కారడం జరుగుతున్నది ఒకటిన్నరశాతం డిడక్టు చేయకుండా హైర్ పర్ చేజ్ క్రింద తీసుకున్నవారే మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రభుత్వం వీలు కలుగజేస్తుందా ?

శ్రీ డి సంజీవయ్య ఆ విషయం ఆలోచించవలసినదే డి ఇ కి సంబంధించి హౌసింగ్ బోర్డు వారు ఆలోచించి చేయవలసి వుంటుంది ?

శ్రీ ఎ రాజగోపాలనాయుడు ఈ హాయ్యర్ పర్ చేజర్స్‌నుంచి అగ్రిమెంటు తీసుకున్నారా ? లేకపోతే తీసుకొనడానికి ప్రొవిన్సియల్ రిప్రజెంటేటివ్ ను పంపుతారా ?

శ్రీ డి సంజీవయ్య అగ్రిమెంటుచేసుకొనడానికి పంపేవుంటారని నేను ఆశిస్తున్నాను చేయకుంటే త్వరగా చేయమని హౌసింగ్ బోర్డువారికి మేము సలహా యిస్తాము

## Sale Price L I G H Houses

1082—B

S N Q No 2085 M —*Sri P Rajagopal Naidu* Will hon the Chief Minister be pleased to refer to L A Q No 1209 answered on 10 12 1960 and state ,

(a) Whether the Government received the detailed accounts from Drainage, Electricity and Water Departments for the amounts spent on the amenities provided in 1956 and 1957 to the Low Income Group Houses 2 room tenements and 3 room tenements at Mallepally and Khairtabad of Hyderabad City ,

(b) if not, when they expect to receive , and

(c) when the Government propose to finalise the sale price of the above houses ?

*Sri D Sanjivayya*

(a) No, Sir

(b) Action is being taken by the Hyderabad Housing Board to obtain these accounts as expeditiously as possible

(c) By the end of April, 1961

## Short-hand Allowance to 2nd Grade Stenographers

1082-C—

S N Q No 2086—*Sri K L Narasimha Rao* Will the hon Minister for Finance and Law be pleased to state

(a) whether there is any proposal before the Government to sanction Short hand allowance to the 2nd Grade Stenographers of erstwhile Hyderabad Government who have opted for the revised scale of Rs 100—200 ,

(b) if so, when, and

(c) if not, the reasons therefor?

*Sri K Brahmananda Reddy*

(a) Yes

(b) & (c) The matter is under consideration of Government

శ్రీ కె ఎల్ నరసింహారావు దీనిని ఎప్పుడు ఫైనలైజ్ చేసే ఉద్దేశం ప్రభుత్వమునకు ఉందో తెలియజేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందారెడ్డి దానికి సమాధానం మామూలే గదండి

మిస్టర్ స్పీకర్ వీలయినంత త్వరలో (నవ్వు)

## *Short Notice Question*

*Sri Goka Ramalingam* May I know Sir, whether the Government of Andhra Pradesh has recommended an under-bridge or over bridge at Jangoan on Secunderabad Kazipet Cord line?

శ్రీ ఎ సత్యనారాయణరాజు జనగాంవద్ద రైల్వే క్రాసింగుకు బదులు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 1960 ఫిబ్రవరి నెలలో అనుమతి ఒసంగబడిన తరువాత యీ పని హైవేస్ డిపార్టుమెంటుకు సంబంధంలేదని తెలియగానే ఆ అనుమతిని రద్దుచేయడం జరిగింది రైల్వేవారికి ఆ విషయం తెలియజేయడంకూడ సంభవించినది

శ్రీ జి రామలింగం దీనికి ఒకవైపున రెండు హైస్కూల్సు మరొక వైపున ఎంతో ట్రాఫిక్ వుంది ప్రజలు అటు పోవడానికి చాలా కష్టముగా నున్నది కనుక ప్రభుత్వం దీనిని పునర్విచారించి అవసరమైతే సెంట్రల్ రైల్వే వారికి తెలియజేస్తారా ?

శ్రీ ఎ సత్యనారాయణరాజు కేంద్రమునకు వ్రాయడం జరిగినది ఐతే తిరిగి దీనినిగూర్చి ఆలోచించడానికి అభ్యంతరం లేదు ఆలోచిస్తే తిరిగి డబ్బు సమస్య వస్తుంది

శ్రీ వి విశ్వేశ్వరరావు అధ్యక్షా 1960 జూలై మొదటి తేదీన ఆన్సర్ కాబడిన ఒక అన్‌స్టార్డ్ క్వశ్చన్ ఇప్పుడు టేబుల్‌పై పెట్టారు

మిస్టర్ స్పీకర్ అన్‌స్టార్డ్ క్వశ్చన్ విషయం ఇప్పుడు అడగడానికి వీల్లేదు విడిగా వ్రాతమూలకంగా తెలియజేయండి వచ్చే సమావేశములో ఆలోచిస్తాం

سری میر محبوب علیخان (کرنول) — جناب صدر صاحب — بات یہ ہے کہ 'گود میں بچہ شہر میں ڈھنڈورا' کے مصداق حالت ہے معلوم نہیں کہ چادر گھاٹ کے پل کی جانب وزیر تعمیرات توجہ فرمائے ہیں یا نہیں آمد و رفت کی اس پل پر اس قدر کثرت ہے کہ بعض مرتبہ لوگوں کو گذرنے کیلئے آدھا آدھا گھنٹہ صرف کرنا پڑتا ہے شہر میں یہ حال ہے اس کی جانب توجہ فرمائیں تو ٹھیک ہوگا ۔

سری اے سب راؤ راجو — تکلیفیں تو بہت زیادہ ہیں لیکن یہاں پیسے کا سوال ہے ۔

*